DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 11-03-2026

## స్కూలుకు 'తాళం'.. విద్యార్థుల 'ఆక్రందన'



8

- విట్యాల హెచ్ఎం నిర్లక్ష్యంపై ఉగ్రరూపం దాల్చిన విద్యార్థులు!
- హెచ్ఎం రాకను నిరసిస్తూ విద్యార్థులు పాఠశాలకు తాళం వేసి, నేరుగా సర్పంచ్ ఇంటికి వెళ్లారు.
- మీకు పనులు ఉంటే మా సార్ ని అక్కడే ఉంచుకోండి, మాకు పాఠాలు చెప్పేందుకు ఇంకో టీచర్‌ని పంపండి



డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్

# అక్రమ నిర్మాణానికి లేదేది అడ్డు

## అధికారుల సాక్షిగా భారీ షెడ్డు అక్రమ నిర్మాణం పూర్తి



నాలాకబ్జా చేస్తే చర్యలు తప్పవు
శామీర్పేట తహసీల్దార్
టి సుచరిత

- అక్రమ నిర్మాణానికి కంచుకోటగా నిలిచిన టౌన్ ప్లానింగ్ అధికారి
- ఆ... అధికారే అక్రమార్కుడు అయితే
- అక్రమ నిర్మాణానికి రాచ మార్గమే కదా
- డిసిలు కమిషనర్ కలెక్టర్లు ఎవరైనా ఎం చేయలేకపోయారు
- పడగొట్టిన చోటే పని పూర్తిచేసి చూపించాడు
- అప్పుడు అక్రమం అన్నది ఇప్పుడు సక్రమం అంట
- అందుకే కదా నిర్మాణం పూర్తయ్యేదాకా నోరు మెదపలేదు

ఆరు నెలల క్రితం అక్రమ నిర్మాణం అని కూల్చివేసిన షెడ్డు ఈ రోజు సక్రమం అయిపోయింది అందుకే భారీ షెడ్డు నిర్మాణం బహిరంగంగా జరుపుతున్న నిర్మాణం పూర్తయిన పట్టించుకున్న అధికారి లేడు అటు వైపు వెళ్లిన దాఖలాలు లేవు మల్కాజ్ గిరి జిల్లా శామీర్ పేట మండలం తూంకుంట వార్డ్ నంబర్ 300 లో కథ కిచెన్ వెనుకాల భారీ షెడ్డు అక్రమ నిర్మాణం జరుగుతున్నది.అదేంటో ప్రధాన రహదారి పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కీసర సర్కిల్-1 మున్సిపాలిటీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అంటే దీని వెనుక ఉన్న మతలబు ఏంటో ఇప్పటికే అర్థం కావాలి.

2



## దామోదరన్నా (కాల్వపెల్లికి) రావా..!!

- బడె దామోదర్ కోసం,ఊరి వాల్లంతా.. ఎదురుచూపు..
- ఎన్నాళ్లుగానొఎదురు సూపులు...
- కష్టకాలంలో అడవిబాట పట్టావు...
- ఇప్పుడు పట్టణానికి వచ్చా వని టీవిల్లొ చూశాం

7

## మేడారంలో కొనసాగుతున్న మొక్కులు..!!



- భక్తులను చేరవెస్తు న్నబసు సర్వీసులు..
- జంపన్నవాగులో స్నానాలకు నీల్లేవి..?
- తాగునీరులేక దాహంతొ భక్తులు అలమటించె...

9



10

## కాంబోజ చెరువు కథ మొద టికకొచ్చె...?

- కాంబోజచెరువును గాలికొదిలె
- మరమ్మత్తులపై అధికారుల పట్టింపేది..?



- నాలా కబ్జా చేసిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల చర్యల్లేవు
- ప్రజావాణి లో కలెక్టర్,కమీషనర్,జోనల్ కమిషనర్ కి పిర్యాదులు
- అయిన అక్రమ నిర్మాణానికి బ్రేక్ పడిందే లేదు

# అక్రమ నిర్మాణానికి లేదేది అడ్డు




## అధికారుల సాక్షిగా భారీ షెడ్డు అక్రమ నిర్మాణం పూర్తి

డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ భాగం,హైదరాబాద్

ఒక సామాన్యుడు తాటాకులతో చిన్న టీ దుకాణం పెట్టిన వాలిపోయి తనని వెళ్లగొట్టే వరకు వదలని మునిసిపల్ అధికారులు భారీ షెడ్డు అక్రమ నిర్మాణం జరుగుతున్న పూర్తయిన అటు వైపుగా మునిసిపల్ అధికారులు కానీ నాలా కబ్జా చేసి నిర్మాణాలు జరిపిన ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఎటువంటి చర్యలు తీసుకోలేదుపోగ నిర్మాణం పూర్తయ్యే వరకు చూస్తూనే ఉన్నారు.అక్రమ నిర్మాణం పైన డిడి9 వార్త అలుపెరగని అక్షర పోరాటం చేసింది. అక్రమ నిర్మాణాన్ని అధికారుల ముందు పెట్టింది.అక్రమార్కుల భరతం పట్టమని వరుస కథనాలు ప్రచురించింది.అయినప్పటికీ అధికారులలో చలనం రాలేదు.అక్రమ నిర్మాణం జరుగుతుంది అని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సింది పోయి,అధికారుల సాక్షిగా అక్రమ నిర్మాణం పూర్తవడం అధికారుల నిర్లక్ష్య భాద్యతాయుతానికి నిదర్శనం అని చెప్పుకోవచ్చు.అంతే కాదు

అక్రమ నిర్మాణం అని రెవిన్యూ శాఖతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ఆరు నెలల క్రితం కూల్చివేసిన విషయం అందరికీ విదితమే,అదే టౌన్ ప్లానింగ్ అధికారికి అక్రమ నిర్మాణం పై ఎన్ని పిర్యాదులు వెళ్ళినా పట్టించుకోకపోవడం కాక డిప్యూటీ కమీషనర్ నోటీస్లు సైతం జారీ చేసిన



















చర్యలు తీసుకోవడం లో విఫలమవడం కావాలనే ఉద్దేశ్యంతో అక్రమ నిర్మాణానికి కంచుకోటగా నిలిచారనేది టౌన్ ప్లానింగ్ అధికారి నిర్లక్ష్య ధోరణి తో తేటతెల్లం అవుతుంది.అక్రమ నిర్మాణం పూర్తిగా అక్రమం అని కలెక్టర్ కు ప్రజావాణి లో పిర్యాదులు అందాయి అలాగే కమిషనర్ వినయ్ కుమార్ కి సైతం ప్రజావాణి లోనే పిర్యాదులు సమర్పించడం జరిగింది అంతేకాక జోనల్ కమిషనర్ గంగ్వార్ కి కూడా పిర్యాదు చేసిన అక్రమ నిర్మాణానికి అడ్డు కట్ట వేయలేకపోయారంటే ఎంత తెలివిగా పని పూర్తి చేసారు అనుకోవాలా? లేక టౌన్ ప్లానింగ్ అధికారి అందరినీ సైడ్ ట్రాక్ పట్టించాడో ఏమో అనే సందేహాలు ప్రాంత వాసులు నుండి వ్యక్తం అవుతున్నాయి.

అంతేకాదు చర్యలు తీసుకోవాల్సిందిగా టౌన్ ప్లానింగ్ అధికారిని కోరిన నేను ఉండేది రెండు రోజులు మాత్రమే అని బూచిగా చూపించడం విశేషం రెండు రోజులైనా నాలుగు రోజులైనా సంబంధిత అధికారి చర్యలు తీసుకునే స్థాయిలో ఉన్నప్పుడు కచ్చితంగ చర్యలు తీసుకోవాలి కదా అలా జరగక పోవడం తో టౌన్ ప్లానింగ్ అధికారి భారీ స్థాయిలో ముడుపులు పుచ్చుకుని పూర్తి స్థాయిలో అక్రమార్కులకు వెన్నంటి ఉండి నిర్మాణం పూర్తి చేసేదు అని ప్రాంత వాసులు పెదవివిరుస్తున్నారు.





















### నాలాకబ్జా చేస్తే చర్యలు తప్పవు

**శామీర్పేట తహసీల్దార్**

**టి సుచరిత**

నాలాకబ్జా చేసేరని తెలిస్తే చర్యలు తప్పవు అని శామీర్పేట తహసీల్దార్ టి సుచరిత మంగళవారం డిడి9 వార్త తో అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలా కబ్జా చేశారనే విషయం నిజమైతే ఇరిగేషన్ తో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 2 కే రన్
- 2 కే రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్
- మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ



**ములుగు, డిడి 9 వార్త:**

ములుగు జిల్లా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బందారుపల్లి రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ బందారుపల్లి రోడ్డు ప్రధాన మార్గం మీదుగా జీవాంతరావు పల్లి ఎక్స్ రోడ్డు నుండి తిరిగి ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వరకు 2 కే రన్ కొనసాగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది ములుగు మున్సిపల్ కు మంచి పేరు తేవాలన్నారు వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్ పీ వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మున్సిపల్ సిబ్బంది యువత తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ యువ వికాసం అమలు ఎప్పుడూ..?

- నిరుద్యోగుల ఎదురుచూపులు
- రాష్ట్ర బడ్జెట్‌లో వెంటనే నిధులు కేటాయించాలని డివైఎఫ్ఐ గోదావరిఖని పట్టణ కమిటీ డిమాండ్



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 10 (డిడి9 వార్త):**

గోదావరిఖని: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) గోదావరిఖని పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం గోదావరిఖని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఆ పథకం కేవలం కాగితాలకే పరిమితమైందని, ఒక్క యువకుడికి కూడా లబ్ధి చేకూరలేదని విమర్శించారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ చదివిన అనేక మంది యువత స్వయం ఉపాధి కోసం ఆశగా ఎదురు చూశారని, కానీ ఇప్పటికీ చాలీచాలని జీతాలతో ప్రైవేట్ కంపెనీలు, పరిశ్రమల్లో పని చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులు దరఖాస్తుల కోసం వందల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ వారికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని మండిపడ్డారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తగినంత నిధులు కేటాయించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుండబోయిన శ్రీనివాస్ యాదవ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళిక అంతా పచ్చి అబద్ధం:బిఆర్ఎస్ నాయుకులు నారం రాజశేఖర్ ....

- పాత దరఖాస్తులకే దిక్కులేదు.. మళ్ళీ కొత్త నాటకాలా? కాంగ్రెస్ తీరుపై బీఆర్ఎస్ యువజన విభాగం ఆగ్రహం....

**అశ్వరావుపేట:మార్చి10 (డిడి9 వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, గతంలో ప్రజాపాలన పేరుతో సేకరించిన లక్షలాది దరఖాస్తులు చెత్తబుట్టలోకి వెళ్లాయిని, ఇప్పుడు మళ్ళీ 'ప్రగతి ప్రణాళిక 99 రోజులు' పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆరోపించారు. రెండేళ్ల క్రితం అధికారం కోసం అసాధ్యమైన ఆరు గ్యారెంటీల హామీలిచ్చి, గ్రామగ్రామాన తిరుగుతూ దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం, ఇప్పటివరకు వాటి అతీగతీ చూడకుండానే ఈ కొత్త నాటకానికి తెరలేపిందని మండిపడ్డారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారని, ఇచ్చిన వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వాని నిలదీయాల్సిన సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ప్రగతి ప్రణాళిక అనేది కేవలం అబద్ధాల పునాదులపై నిర్మించిన ప్రచారమని, దీనిని ప్రజలు నమ్మవద్దని రాజశేఖర్ హితవు పలికారు.



# లక్ష్మీదేవి పేట సర్పంచికి అరుదైన గౌరవం

- ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆహ్వానం
- మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటా పూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి ప్రతిభకు గాను ఢిల్లీలో మార్చి 10 నుండి 13 వరకు జరిగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి వంశావతి ఈ రోజు వెళ్లడం జరిగింది గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన కృషి గాను ఈ గౌరవం లభించింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మహిళా సాధికారత సమాన హక్కుల పై ప్రసంగం ఉండనుందని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క కి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ కి జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారులకు సర్పంచి బొమ్మ కట్టి వంశావతి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష్మీదేవి పేటలో ఓపెన్ వెల్ మోటారు చోరీ...!

**డీ డీ 9 వార్త, ములుగు:**



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కేతిరి బిక్షపతి అనే రైతుకు చెందిన ఓపెన్ వెల్ మోటారును దొంగిలించారు. రైతు బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని గంగిరెద్దులగూడెం సమీపంలోని చిన్నమాటు వద్ద మోరంచ నీటిని వినియోగిస్తూ మూడు ఎకరాలు సాగు చేసేందుకు టెక్స్ మో కంపెనీకి చెందిన 45వేల రూపాయల విలువగల ఓపెన్ వెల్ మోటార్ను ఏర్పాటు చేసుకున్నాడు. పైపులు నరికిన దుండగులు మోటారును ఎత్తుకెళ్లారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధిత రైతు తెలిపారు. ఇప్పటికే లక్ష్మీదేవి పేట పరిధిలో మోరంచ వెంట ఉన్న మోటార్లలో గతంలో చాలావరకు దొంగిలించడం, విద్యుత్ స్టార్టర్లను, వైర్లను ఎత్తుకెళ్లిన సంఘటనలు తరచుగా జరుగుతున్నట్లు రైతులు అంటున్నారు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీనిధి అవకతవకలపై విచారణ జరిపించాలని డిమాండ్

**పాలకుర్తి మార్చి 10(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీనిధి నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి సీతక్కను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శ్రీనిధి నిధులు కేటాయించినప్పటికీ పనులు సక్రమంగా జరగలేదని, కొన్ని చోట్ల పనులు పూర్తికాకపోయినా బిల్లులు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులు ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా ఉండాలని, అవకతవకలు జరిగినట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా వినియోగం జరిగేలా సంబంధిత అధికారులతో విచారణ చేపట్టాలని, నిజాలు బయటకు రావాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంత్రి సీతక్కను కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు



# మణుగూరు బి సి గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా..

- **ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
- **ప్రెస్ మీట్ లో భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.**

**మణుగూరు. మార్చి 10(డి డి 9వార్త)**



భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురికాగా, సాయంత్రానికి మరింతగా పరిస్థితి విషమించి సుమారు 15 మంది విద్యార్థులను ఫుడ్ పాయిజన్ కారణంగా మణుగూరు వంద పడకల ఆసుపత్రికి తరలించడం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఆసుపత్రికి వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించిన రేగా కాంతారావు అక్కడి పరిస్థితులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అధికారులు, సంబంధిత సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆసుపత్రిలో డాక్టర్లు, గురుకుల టీచర్లు చూపుతున్న వ్యవహార శైలి సరైన విధంగా లేదని అన్నారు. మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, పరిస్థితిని వివరించే విధానం కూడా బాధ్యతారహితంగా ఉండటం చాలా విచారకరమని రేగా కాంతారావు మండిపడ్డారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మరియు మండల నాయకులు అడపా అప్పారావు,వట్టం రాంబాబు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకురు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**జనగామ, మార్చి 10( డిడి 9,వార్త )**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి  ఆదేశాల మేరకు బొమ్మకురు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి కలిసి నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు మూడు పంటలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ప్రకారం ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. రిజర్వాయర్ కింద ఉన్న గ్రామాల రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా యువజన అధ్యక్షులు బోనాసి క్రాంతి గారు,జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య గారు, గాద మహేందర్ రెడ్డి, మరియు అధికారులు పలువురు సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నరు



# నెల్లుట్లలో యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు

**జనగామ మార్చి 10(డిడి 9 వార్త )**







జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామంలో యాంటీ డ్రగ్స్ నిరోధక శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ మరియు సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. నార్కోటిక్ శాఖ సీఐ శ్రీకాంత్, ఎస్ఐ బండి శ్రవణ్ కుమార్ గౌడ్, ఎంఈఓ, మండల వైద్యాధికారి ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల హెడ్‌మాస్టర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ సభ్యులు వేల్పుల శోభారాణి, గౌరిగే సందీప్, కత్తి శ్రీవాణి, నల్ల అజయ్, వంగ సతీష్, తాండ్ర భరత్, గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి మోటే వీర స్వామి, కొయ్యడ రామచంద్రం, చిట్ల తిరుమల రెడ్డి, యువత, గ్రామ ప్రజలు మరియు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత అరెస్టును ఖండించిన జాగృతి నేతలు

- **వెలుగుమట్ల బాధితుల పక్షాన నిలిచిన కల్వకుంట్ల కవిత అరెస్ట్‌పై జాగృతి నేతల తీవ్ర ఆగ్రహం**
- **ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అక్రమ అరెస్టులు: సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 10 (డిడి9 వార్త):**

వెలుగుమట్ల బాధితుల తరఫున పోరాడుతున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు, హెచ్ఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మరియు జాగృతి రాష్ట్ర నాయకులు హరీష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల సమస్యల కోసం పోరాడుతున్న కవితను శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో ఒక మహిళా పోలీసు అధికారి కూడా లేకుండా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారాధన్ మహారాజ్ మరియు జాగృతి కార్యకర్తలను కూడా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. ఈ సమావేశంలో జాగృతి జిల్లా నాయకులు, హెచ్ఎంఎస్ కేంద్ర నాయకులు వంశీ, శ్రీకాంత్ రెడ్డి, బాకీ నాగరాజు, సృజన్, సాయి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ.

**మణుగూరు. మార్చి 10(డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం నాడు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా.."ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 5వ వార్డులో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్ల పొదలను తొలగించి రోడ్లును శుభ్రపరచి స్థానిక ప్రజలకు పారిశుద్ధంపై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు AM చారీ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, కంగాల మనోహర్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుసుంబాయి తండాలో పరిశుభ్రత కార్యక్రమం

- **మోరీల శుభ్రపరిచిన సర్పంచ్ స్వరూప రాజేందర్ నాయక్**

**జనగామ మార్చి 10 (డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండా గ్రామ పంచాయతీలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5వ రోజు గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మోరీలను శుభ్రపరచిస్తూ డిసిల్టింగ్ పనులు చేపట్టి, మోరీల్లో పేరుకుపోయిన మురికిని తొలగించారు. అలాగే గ్రామంలోని పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కాలువల్లో చెత్త వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచి గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని గ్రామస్తులను కోరారు. పరిశుభ్రత వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గి గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని పేర్కొన్నారు.గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్పంచ్ తెలిపారు.



# వెలుగు పథకంలో అధికారిణి తీరుపై తీవ్ర ఆరోపణలు

- డ్వాక్రా మహిళా సంఘాలతో నిత్యం గొడవలే అంటున్న సభ్యులు
- రుణాల మంజూరులో జాప్యం, ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాలు
- ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన
- కలెక్టర్‌ను ఆశ్రయించనున్న పినపాక డ్వాక్రా మహిళలు



**మణుగూరు/పినపాక, మార్చి 10, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో ఇందిరా క్రాంతి (వెలుగు) పథకంలో ఒక అధికారిణి వ్యవహారశైలి వివాదాస్పదంగా మారినట్లు డ్వాక్రా మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మండలంలోని అనేక డ్వాక్రా సంఘాల సభ్యులు ఆ అధికారిణి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనతో పాటు పనిచేస్తున్న సిబ్బందితో పాటు మహిళా సమైక్యాల ప్రతినిధులతో తరచూ ఘర్షణలకు దిగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న విషయానికే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని సిబ్బంది చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల సమాఖ్యలైన వీవో (VO)లతో కూడా తరచూ తగాదాలు పడుతున్నారని మహిళలు అంటున్నారు. సమావేశాల్లో మహిళలతో గౌరవంగా మాట్లాడకుండా నోటికి వచ్చినట్లు తిట్లు మాట్లాడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో మహిళా సంఘాల సభ్యులు మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నట్లు చెబుతున్నారు. మహిళా సంఘాలకు సంబంధించిన రుణాల మంజూరులో కూడా అనవసర జాప్యం జరుగుతోందని సభ్యులు పేర్కొంటున్నారు. రుణాలు ఆలస్యం కావడంతో సంఘాల కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని వారు అంటున్నారు. ఈ పరిస్థితుల వల్ల డ్వాక్రా సంఘాల ఉద్యోగులు కూడా తీవ్ర ఒత్తిడిలో పనిచేయాల్సి వస్తోందని సమాచారం. ఆ అధికారిణి గతంలో పనిచేసిన చోట్ల కూడా ఇలాంటి సమస్యలే ఎదురయ్యాయని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు. అందువల్ల ఇలాంటి అధికారిని తమ మండలంలో కొనసాగించకూడదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యేకు మరియు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని డ్వాక్రా మహిళా సంఘాలు నిర్ణయించుకున్నాయి. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కలిసి కలెక్టర్‌కు సమగ్ర ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే మహిళా సంఘాలకు రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే పాయం పర్యవేక్షణ





- వైద్యులతో సమన్వయం చేసి విద్యార్థులకు మెరుగైన చికిత్స
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్

**మణుగూరు, మార్చి 10, డీడీ9 వార్త**

మణుగూరు బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అనారోగ్య సమస్య తలెత్తిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించి పరిస్థితిని పర్యవేక్షించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ తెలిపారు. విద్యార్థులను మణుగూరు వంద పడకల ఏరియా ఆసుపత్రికి తరలించి, అక్కడ జిల్లా వైద్య అధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన వైద్యసేవలు అందించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్యే పలుమార్లు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారని తెలిపారు. విద్యార్థులు కోలుకొని డిశ్చార్జ్ అయ్యే వరకు వైద్యులు మరియు హాస్టల్ సిబ్బందితో ఎమ్మెల్యే నిరంతరం సంప్రదింపులు జరిపారని నవీన్ చెప్పారు. ఈ ఘటనపై వివిధ రకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నిజానిజాలను గుర్తించాలని ఆయన సూచించారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసిన విశ్రాంత ఉద్యోగులు

- సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ..



**మణుగూరు. మార్చి 10 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను విశ్రాంత ఉద్యోగులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని అందజేశారు.వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్రాంతి ఉద్యోగులు సమాజానికి ఎంతో సేవ చేసినవారని, వారి సమస్యలు పరిష్కారమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్ హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ – పసులాది రాకేష్

**జనగామ మార్చి 10 (డిడి 9 వార్త )**

ఇబ్రహీంపూర్ గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈరోజు పరీక్షల సందర్భంగా అవసరమైన పరీక్ష ప్యాడ్లు మరియు స్టేషనరీ సామగ్రిని పసులాది రాకేష్ అందజేశారు. అదే పాఠశాలలో చదువుకున్న మాజీ విద్యార్థి అయిన రాకేష్ ఈ సహాయాన్ని చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు పరీక్షలను సులభంగా రాయడానికి అవసరమైన ప్యాడ్లు, పెన్లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాడ గణేష్, వెంకటేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ.

**మణుగూరు. మార్చి 10(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం నాడు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా .."ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 5వ వార్డులో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్ల పొదలను తొలగించి రోడ్లను శుభ్రపరచి స్థానిక ప్రజలకు పారిశుద్ధం పై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వ వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు AM చారీ, గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, కంగాల మనోహర్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్ శత జయంతి ఉత్సవాలు

- ఉత్సవాలను విజయవంతం చేయాలి
- ఎం సి పి ఐ యూ పార్టీ అష్ట నాయకులు చంద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా కేంద్రంలో వాల్ పోస్టర్ విడుదల స్వాతంత్ర సమరయోధుడు వీర రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్ది కాయల ఓంకార్ ఆయన పుట్టి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంలో 17వ తారీకు హైదరాబాద్ రాజధాని రవీంద్ర భారతిలో సభ జరుగుతున్నది. ఆదివాసీలు రైతులు కార్మికులు బహుజనులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ములుగుజిల్లా కమిటీ కోరుతూవాల్ పోస్టర్ విడుదల చేయడమైనది. ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య సభ్యులు రాస రాజన్న, ఎస్.కె రఫీ, మాదాసు ఆదిరెడ్డి, అయితే సూరయ్య, సరూప పాల్గొన్నారు.



# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్న లాప్రోస్కోపిక్ సర్జరీలు

- సర్జరీ విజవంతంగ చేసిన డాక్టర్లని అభిందించిన సూపరింటెండెంట్ కే శ్రీధర్

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 11:**



బొంపల్లి కి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది మరియు అదే విధం గా మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉంది అని కనుక్కోవడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత ఈ రోజు ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పెద్దపల్లి కి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండడం గమనించారు. ఒక భాగం లో మరియు అటు వైపు గర్భాశయ నాళం(ఫాలోపినం ట్యూబ్ ) లో ఎన్డోమెట్రియోసిస్ అనే వ్యాధి ఉందని గుర్తించి చెడిపోయిన భాగాన్ని తొలగించడం జరిగింది. ఇట్టి సర్జరీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న



సమయం లో సానిటేషన్ wగురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ ఏం ఓ,ని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదించగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా, మెగా హెల్త్ క్యాంప్..



- ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా, మెగా హెల్త్ క్యాంప్..
- పాల్గొన్న ప్రత్యేక విభాగ వైద్యులు..
- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ.

**మార్చి 10 డిడి9 వార్త వెంకటాపురం.**

ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం మండలం, ఎదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజలకు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరం లో ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రసూతి మరియు స్త్రీ సంబంధిత వైద్యుడు, చిన్నపిల్లల వైద్యులు, ఎముకల మరియు కీళ్ల వైద్యుడు, కంటికి సంబంధించిన వైద్యులు, డెంటల్ వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు ప్రజలకు తమ సేవలు అందించారు. అదేవిధంగా రక్తపోటు, మధుమేహం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో మొత్తం 335 మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా అందులో 41 మందిని మెరుగైన చికిత్స కోసం రిఫరల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి, ఉప సర్పంచ్ సన్నీ, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, వెంకటాపురం వైద్యశాల వైద్యాధికారి యిజిష్టర్, డాక్టర్ భాస్కర్, పి.హెచ్.ఎ.ఎన్ ఏకమ్మ, హెచ్.విరామలక్ష్మి, హెచ్ఈఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ మార్చి 10 (డిడి 9వార్త ) బ్యూరో**

న్యూఢిల్లీలో మల్లికార్జున ఖర్గేని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. తెలంగాణలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని మరింత పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.



## పోరాట యోధుడు రాయల సుభాష్ చంద్రబోస్ 10వ వర్ధంతి ఘనంగా నివాళులు.

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**

సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా ఈ రోజున గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పార్టీలో సుదీర్ఘకాలంగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారన్నారు. ప్రతిఘటన పోరాటపంథా లో 48 ఏళ్లపాటు తన జీవిత తుది శ్వాస వరకు రహస్య జీవితం గడిపారన్నారు. రవన్న కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చేపట్టిన ప్రజా యుద్ధపంథా మార్గంలో గోదావరి లోయ పోరాటాలను నిర్మించి వేలాది ఎకరాల భూములను పేద ఆదివాసి గిరిజన ప్రజానీకానికి సాధించి పెట్టాడన్నారు. ఆదివాసులకు అనేక గ్రామాలను నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలను తీర్చాడన్నారు. పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకుపోవడానికి రవన్న కృషి ఎనలేనిదని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 2016 మార్చి



9వ తారీఖున బ్రెయిన్ స్ట్రోక్ గురై భౌతికంగా దూరం అవడం భారత విప్లవోద్యమానికి, విప్లవకారులకు తీవ్రమైన నష్టమన్నారు. కామ్రేడ్ రవన్న ఆశయ సాధనకై అందరం పునరాంకితమవ్వాలని అన్నారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, భారతదేశ చట్టాలన్నింటిని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ తన ఫాసిస్టు పాలనను నెలకొల్పడానికి మరింత దూకుడుగా ముందుకు వస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను అంతమొందిస్తుందన్నారు. ప్రశ్నించే వారందరినీ అర్బన్ నక్సలైట్ల పేరుతో అక్రమ కేసులు పెట్టి నిర్బంధిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమీషన్లు దండుకోవడానికి మూసి సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతుందన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) స్వప్నించిన సమసమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం బలమైన మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, కార్యదర్శి ఏ వెంకన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్ చిలుక శంకర్, బతుకుల రాజన్న, స్థానిక నాయకులు కే ధర్మేందర్, ఎస్ ప్రసాద్,అవినాష్, శ్రీనివాస్ ,బొట్టు రవికుమార్, ప్రేమ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## పేదలకోసమె ప్రభుత్వలక్షసాదన పనులు!!

- పేదలకు నీడనిస్తున్న ఇందిర మ్మ ఇండ్లు,,,
- పూర్తికావస్తున్నరంగాపురంలొ ఇందిరమ్మ ఇండ్లు,,,
- పనులను పరశీలించిన ఎం పీ ఓ,శ్రీనివాసరావు,,

**ఏటూరునాగారంక్రైం డిడి 9వార్త మార్చి 10**

పెదలకోసం ప్రభుత్వం లక్షసాదనగ ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుంది పేదప్రజలకు నీడనిస్తున్నాయి, మునుపెన్నడు లేనివిధంగా ఇండ్లను నిర్మిస్తుంది మండలంలొని రంగాపురంలొ ప్రభుత్వం పెదలకు రంగాపురం కొత్తపెల్లి, ఎస్సీకాలనిలలొ నిర్మిస్తున్న ఇండ్లపనులను ఎం పి ఓ శ్రీనివాసరావు,,పరశీలించారు ఏ మెరకు జరిగాయి ఏ విధంగా ఉన్నది ఇంకా ఏ మేరకు పనులు కావలసి ఉంది అనెది లబ్దిదారులను అడిగితెలుసుకున్నారు ఆయన వెంట పంచాయతికార్యదర్శి రవికుమార్ వెంట ఉన్నారు అదెవిధంగా గ్రామంలొ నర్సరీపనులు మొక్కలపెంపకం పరశీలించారు గ్రామస్తులతొ మాట్లాడారు ఇందిరమ్మ ఇండ్లపనులు పూర్తయితె కావలసినవి అధికారుల దృష్టికి తెవాలని సూచించారు అదెవిధంగా ఈగ్రామంలొని వార్డులవారిగా పారిశుద్య పనులను పరశీలించారు వేసవిలొ తీసుకోవలసిన జాగారత్తలను గ్రామస్తులకు అవగాహన కల్పించారు గ్రామస్తులు కూడా అధికారులకు సాకారించాలని సూచించారు అప్పుడె షమస్యపరిస్కారం అవుతుందన్నారు పంచాయితీ కార్యదర్సి గ్రామాభివృద్ధి కోసం నిత్యంసేవలను అందిస్తున్నందున గ్రామంలొని యువకులు,,మహిళలు,,సాకరించాలని తెలిపారు, రంగాపురం గ్రామం గతంలొకంటె ఇప్పుడు అభివృద్ధిపథంలొకి వస్తుందన్నారు పారిశుద్యపనులు, తాగునీటి సరఫరా,,ప్రజల ఆరోగ్యం,,ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లని తెలిపారు,



# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం.

- **ప్రజాప్రభుత్వంలోనే రైతులకు మేలు.**
- **రైతులకు రోటోవేటర్లు, గడ్డి కట్టలు కట్టే యంత్రాల పంపిణి.**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 11:**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి నియోజకవర్గంలోని రైతులకు మొత్తం 103 యూనిట్లకు గాను 1 కోటి 11 లక్షల రూపాయల విలువ గల సబ్సిడీతో మంగళవారం రోజున 63 మంది లబ్ధిదారులైన రైతులకు రోటోవేటర్లు, గడ్డి కట్టలు కట్టే యంత్రాలను పంపిణి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ..కోటి 11 లక్షల రూపాయల సబ్సిడీతో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో రైతులకు ఇబ్బంది రాకుండా అనుభవాన్ని రంగరించి కార్యక్రమాలు నడిపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని బందు పెట్టి పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులు నానో యూరియా, నానో డిఏపి, నానో పొటాష్ వాడాలని సూచించారు. అలాగే కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లు నాశనం అవుతున్నాయని అన్నారు. కేజీ వీల్స్ కు పట్టీలు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డుపై కేజీ వీల్స్ తో నడిచే ట్రాక్టర్లకు మొదటిసారి 5 వేల రూపాయలు, రెండవసారి పదివేల రూపాయలు జరిమాన, మూడవసారి కేసు నమోదు చేయడం, బండిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, డి ఏ ఓ,శ్రీనివాస్,ఏ డి ఏ,శ్రీనాథ్, మార్కెట్ చైర్మన్లు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఏ ఓ,లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి.

- **మహిళల చదువుతోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి-ఆకుల స్వామి వివేక్ పటేల్.**

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 11:**

సావిత్రి బాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా స్థానిక పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల, బాలికల చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని వారి కోసం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు లు స్థాపించారని అన్నారు. స్త్రీ, బాలికల విద్య కోసం బ్రాహ్మణీయ భావజాలం, పితృస్వామ్యనికి, వ్యతిరేకంగా, వితంతు పునర్ వివాహలకోసం పోరాడిన యోధురాలని కొనియాడారు. భర్త జ్యోతిబా పూలే అడుగుజాడల్లో సతీ సహాగమనం, బాల్య వివాహాలు, అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. మహారాష్ట్ర లో ప్లేగు వ్యాధి ప్రభలిన సందర్భంలో రోగులకు సేవలు చేస్తున్న క్రమంలో ఆ వ్యాధి సోకి సావిత్రి బాయి పూలే మృతి చెందిందని, ఆమె మృతి పీడిత వర్గాల మహిళలకు,ప్రజలకు తీరని లోటని ఆమె సిద్ధాంతా అడుగుజాడల్లో నడవడమే ఆమెకు మనమిచ్చే నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, జిల్లా కమిటీ నాయకులు కె. రాజు,బిసి సమితి జిల్లా నాయకులు కీర్తి రాజయ్య,రాజేశం,అమర్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్య సాధనకి కృషి చేసిన ఉద్యోగులని కార్మికులని అభినందించిన జి ఏం, లలిత్ కుమార్.

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**



ఆర్జీ. I ఏరియా ఓసి.5 ప్రాజెక్ట్ నందు 2025 26 వార్షిక రవాణ లక్ష్య సాధనలో కేటాయించిన 32 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 32 లక్షల 7 వేల టన్నుల బొగ్గు రవాణా చేసి 100 శాతం బొగ్గు రవాణా సాధించినారు. ఇట్టి రికార్డును 20 రోజుల ముందుగానే నెలకొల్పిన సందర్భంగా అర్జీ.1 జియం డీ లలిత్ కుమార్ జిడికే ఓసి.5 ప్రాజెక్ట్ ఉద్యోగులను, మహిళా ఉద్యోగులను, కాంట్రాక్టు కార్మికులు, సూపర్వైజర్లను మరియు అధికారులను, యూనియన్ ప్రతినిధులను అభినందించినారు. ఈ అద్భుత విజయాలు ఆర్.జి.I ఏరియాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఈ విజయాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఇదే విధంగా ఈ ఆర్థిక సంవత్సారానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా ఇదే స్ఫూర్తితో అధిగమించాలని జి యం,తెలిపారు.

# చిరు ఉద్యోగులపై అధికార పార్టీ నాయకుల కుట్ర- పల్లా సుందర్ రాంరెడ్డి

- **90 శాతం బదిలీలు రెండేళ్లు నిండకముందే కనీసం**
- **పంచాయతీ కార్యదర్శులను ఆప్షన్లు అడగకుండా సదురు ప్రాంతాలకు పంపడం ప్రభుత్వ ఆరాచకానికి నిదర్శనం**

**పాలకుర్తి మార్చి 10(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జనగాం జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ జనగాం జిల్లాలో రాత్రికి రాత్రే 160 మంది పంచాయతీ కార్యదర్శులను డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయడం సిగ్గుచేటు జిల్లావ్యాప్తంగా జరిగిన బదిలీల్లో 90 శాతం కేవలం పాలకుర్తి నియోజకవర్గంలో బదిలీలు చేయడం ఝాన్సీ రెడ్డి , యశస్విని రెడ్డి కుట్రేనని అన్నారు గత రెండు సంవత్సరాల నుండి పాలకవర్గం లేకున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఏవి రాకున్నా ప్రతి కార్యదర్శి అప్పులు చేసి మరి ప్రజలు ఇబ్బంది కలగకుండా గ్రామపంచాయతీలు నడిపించారు ఒక్కో కార్యదర్శి కి మూడు నుంచి ఐదు లక్షల మధ్యలో బిల్లులు రావాలి వచ్చే సమయంలో బదిలీలు చేయడం ఏంటని అన్నారు బిల్లు రాక కుటుంబ పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులను ఇప్పుడు డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేయాల్సిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అరకొర జీతంతో సతమతం అవుతున్న కార్యదర్శిల బదిలీలు దేవరుప్పుల పంచాయతీ కార్యదర్శి ,బచ్చన్నపేటకు వేయడం పాలకుర్తి పంచాయతీ కార్యదర్శిని వర్ధన్నపేటకు వేయడం కొడకండ్ల కార్యదర్శిని చిల్పూర్ వేయడం ఆరు నెలలైనా వారి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న కార్యదర్శులకు బలి శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరం అన్నారు ప్రభుత్వం తమ పద్ధతి మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు




# దామొదరన్నా(కాల్వపెల్లికి)రావా,,,!!

- **బడె దామోదర్ కోసం,ఊరి వాల్లంతా,, ఎదురుచూపు,,**
- **ఎన్నాళ్లుగానొఎదురు సూపులు,,,**
- **కష్టకాలంలో అడవిబాట పట్టావు,,,**
- **ఇప్పుడు పట్టణానికి వచ్చా వని టీవిల్లో చూశాం,,**
- **వెయికనున్నలతొ చూస్తున్నాం అన్నా,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త మార్చి 10**







బడె దామొదరన్నా కాల్వపె ల్లికి రావా,,,హైద్రాబాద్ కు పెద్దన్నలు వచ్చి సి ఎం ఎదుటలొంగిపోయరని టీ విల్లొ ఊరంతా చూసి అన్నావస్తాండని సంబరపడుతున్నాం ఊరివాల్లంతా నీవు ఎప్పుడొస్తావని వేయికన్నులతొ కన్నులు కాయలు కాసెవిధంగా అవ్వా మంచం పట్టింది, చిన్నా,,పెద్దా ముసలి ముతక ఆడవాళ్లు,,యువకులు ఎదురుచూస్తున్నాం ఒకసారి వస్తె అందరం చూస్తాం 38 ఏండ్లుగా అడవిలొ ఉండి ప్రజలకోసం తుపాకిపట్టి రాష్టనాయకుడిగా ఎదిగావని తెల్సింది ఈప్పటికై రావా అని ఎదిరుచూస్తున్నామన్నారు,,

**కొడుకా దామొదరా,,,అవ్వ పిలుస్తొంది,,!!**

కొడుకా దామొదరా,,,లొంగిపోయవని తెల్సింది ఒకసారి ముసలిదాని చూడవా ఇంటికి కాల్వపెల్లికి రానాయనా,,మంచంపట్టినా ఇగనొ ఎప్పడొ అన్నట్లుగా ఉన్నాను ఊరికివస్తె తనివితీరా కనులారా చూస్తాను అంటు బడెదామొదర్ రాష్టకార్యదర్సి మిలట్రి చీఫ్ తల్లి బడెబత్కవ్వ ఆశగా చూస్తుంది, ఊరిలొనె కాకుండా బందుమిత్రులు మండలప్రజలు ఎప్పుడొస్తాడొ అని ఎదిరిచూపులతొ రోజులు గడుస్తున్నాయి,

# నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**

నగరాన్ని విద్య,వైద్య,వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళ వారం 19 వ డివిజన్ అల్లూరు, సంతోష్ నగర్ లో, 38 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో నగర మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండం నగరాన్ని పునర్నిర్మాణం చేసి అద్భుత నగరంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా విమర్శలను లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఈ ప్రయత్నంలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. రామగుండం నగరానికి మరో రెండు కొత్త భారీ పరిశ్రమలు రానున్న నేపథ్యంలో ఐదు లక్షల జనాభా తో ఒక మహా నగర స్థాయికి చేరుకుంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం , ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు. రామగుండం నగరంలో కూడా ఉద్యోగ , ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ , ఎ టి సి , పి జి కళాశాల , నర్సింగ్ కళాశాల తో పాటు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. స్వశక్తి మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించడానికి కోట్లాది రూపాయల సబ్సిడీ రుణాలు తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనను ప్రోత్సహించడానికి రామగుండం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అల్లూరు , సంతోష్ నగర్ లలో డ్రెయిన్ లపై నిర్మించిన అనధికార కట్టడాలను తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఎన్ టి ఆర్ నగర్ , కళ్యాణ్ నగర్ , సీతా నగర్ ల నుండి ప్రవహిస్తున్న పెద్ద కాలువ శుభ్రంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రక్కన రోడ్డు నిర్మించే యోచన కూడా చేస్తున్నామని అన్నారు. అలాగే స్వంత స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు , స్థలం లేని పేద వారికి స్థలంతో పాటు ఇండ్లు కూడా మంజూరు చేస్తామని అన్నారు. సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు కూడా ఇప్పిస్తామని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో నగరాన్ని విద్య,వైద్య,వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం .ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం











లో భాగంగా మంగళ వారం 19 వ డివిజన్ అల్లూరు, సంతోష్ నగర్ లో, 38 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో నగర మేయర్ మహంకాళి స్వామి , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ అరుణ శ్రీ తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండం నగరాన్ని పునర్నిర్మాణం చేసి అద్భుత నగరంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా విమర్శలను లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఈ ప్రయత్నంలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. రామగుండం నగరానికి మరో రెండు కొత్త భారీ పరిశ్రమలు రానున్న నేపథ్యంలో ఐదు లక్షల జనాభా తో ఒక మహా నగర స్థాయికి చేరుకుంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం , ప్రైవేటు రంగంలో లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించారని అన్నారు. రామగుండం నగరంలో కూడా ఉద్యోగ , ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ , ఎ టి సి , పి జి కళాశాల , నర్సింగ్ కళాశాల తో పాటు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నట్లు తెలిపారు. స్వశక్తి మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించడానికి కోట్లాది రూపాయల సబ్సిడీ రుణాలు తమ ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనను ప్రోత్సహించడానికి రామగుండం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అల్లూరు , సంతోష్ నగర్ లలో డ్రెయిన్ లపై నిర్మించిన అనధికార కట్టడాలను తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఎన్ టి ఆర్ నగర్ , కళ్యాణ్ నగర్ , సీతా నగర్ ల నుండి ప్రవహిస్తున్న పెద్ద కాలువ శుభ్రంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రక్కన రోడ్డు నిర్మించే యోచన కూడా చేస్తున్నామని అన్నారు. అలాగే స్వంత స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు , స్థలం లేని పేద వారికి స్థలంతో పాటు ఇండ్లు కూడా మంజూరు చేస్తామని అన్నారు. సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు కూడా ఇప్పిస్తామని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని హాజరైన వారితో నగర మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలలో చెత్త వేయడం వలన దోమలు పెరిగి అనేక వ్యాధుల బారిన పడుతున్న విషయం గ్రహించాలని అన్నారు. నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకే చెత్త అందించి సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని కోరారు. ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల తో పాటు మునిసిపల్ సేవలకు సంబందించి ఇతర సమస్యలు, పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి రామగుండం నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా రూపొందిస్తామని అన్నారు. నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా మిషన్ భగీరథ విభాగం ఆద్వర్యంలో విలీన గ్రామం వెంకట్రావ్ పల్లి కుమార స్వామి నగర్ లో నిర్మించిన ఉపరిత వాటర్ ట్యాంక్ ను మేయర్ మహంకాళి స్వామి తో కలిసి ఎం .ఎల్ .ఎ . ఎం ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. అల్లూరు ,సంతోష్ నగర్ లో కాలువలను పరిశీలించారు . సీతా నగర్ లో చెత్త విభజన , సేకరణ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు మారెల్లి సుశీలా రాజి రెడ్డి , నెలకంటి రాము , బుర్ర శశికళ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి రామన్ ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని హాజరైన వారితో నగర మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలలో చెత్త వేయడం వలన దోమలు పెరిగి అనేక వ్యాధుల బారిన పడుతున్న విషయం గ్రహించాలని అన్నారు. నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకే చెత్త అందించి సహకరించాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని కోరారు. ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల తో పాటు మునిసిపల్ సేవలకు సంబందించి ఇతర సమస్యలు, పెండింగ్ ఫైళ్ళ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి రామగుండం నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా రూపొందిస్తామని అన్నారు. నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా మిషన్ భగీరథ విభాగం ఆద్వర్యంలో విలీన గ్రామం వెంకట్రావ్ పల్లి కుమార స్వామి నగర్ లో నిర్మించిన ఉపరిత వాటర్ ట్యాంక్ ను మేయర్ మహంకాళి స్వామి తో కలిసి ఎం .ఎల్ .ఎ . ఎం ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.అల్లూరు ,సంతోష్ నగర్ లో కాలువలను పరిశీలించారు . సీతా నగర్ లో చెత్త విభజన , సేకరణ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు మారెల్లి సుశీలా రాజి రెడ్డి , నెలకంటి రాము , బుర్ర శశికళ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి రామన్ ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఐఎస్ఎఫ్ 57వ రైజింగ్ డే వేడుకలు.

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**





సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సి ఐ ఎస్ ఎఫ్ ) యొక్క 57వ రైజింగ్ డేను ఈ రోజు సీఐఎస్ఎఫ్ యూనిట్, ఆర్ఎస్టీపీఎస్ రామగుండంలో ఘనంగా మరియు ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆర్ఎస్టీపీఎస్ రామగుండం సిబ్బంది పరేడ్ గ్రౌండ్‌లో సాంప్రదాయిక సెరిమోనియల్ పరేడ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ (ఆర్ & టి ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముఖ్య అతిథిని చంచల్ సర్కార్, కమాండెంట్, అలాగే ఎస్. ఏ. రాజు, డిప్యూటీ కమాండెంట్, మరియు శ్రీ ఓ. వి. కె. ఎస్. శాస్త్రి, డిప్యూటీ కమాండెంట్ ఆత్మీయంగా స్వాగతించారు.ఈ కార్యక్రమం కోసం పరేడ్ గ్రౌండ్‌ను అందంగా అలంకరించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది సెరిమోనియల్ పరేడ్‌లో ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణ, సమన్వయం మరియు ప్రొఫెషనలిజంను ప్రదర్శించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బంది తమ రూమ్ ఇంటర్వెన్షన్ డెమో ద్వారా ఆపరేషనల్ సిద్ధత మరియు టాక్టికల్ నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంతా బెస్ట్ పరేడ్ కమాండర్ మరియు బెస్ట్ ప్లాటూన్కు బహుమతులు ప్రదానం చేసి, వారి అద్భుత ప్రదర్శనను ప్రశంసించారు.ఈ వేడుకలకు ఎన్టీపీసీ మేనేజ్‌మెంట్ సీనియర్ అధికారులు, సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది మరియు సీఐఎస్ఎఫ్ కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారు దేశంలోని ముఖ్యమైన పరిశ్రమల భద్రత కోసం సీఐఎస్ఎఫ్ అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ వేడుకలు దేశంలోని కీలక సంస్థలను రక్షించడంలో సీఐఎస్ఎఫ్ యొక్క నిబద్ధత, ధైర్యం మరియు ప్రొఫెషనలిజంను ప్రతిబింబించాయి.



## ట్రినిటీ విద్యార్థులకి షీ టీమ్ అవగాహనా సదస్సు.

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**

రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ వారు, గోదావరిఖని, మార్కండేయ కాలనీ లోని ట్రినిటీ డీగ్రీ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ,లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు అమ్మాయిలు అబ్బాయిలతో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా అనగా ఇంస్టాగ్రామ్, స్నాప్చార్ట్ లాంటి అప్ లను వాడకుండా ఉండటం మంచిది అని తెలిపినారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు ,ప్రిన్సిపాల్ యుగేందర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

- **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**
- **వీడియో కాన్ఫరెన్సో్ల జిల్లాఅధికారులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధడిడి9వార్త(మార్చి10):::**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణను తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలిపారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే గ్రౌండింగ్ కాని పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, జననమరణ ధృవీకరణ పత్రాలు వంటి సేవలకు సంబంధించిన ఏ ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకుండా నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. థీమ్ నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల కోసం అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్ఓ సంగీత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో కొనసాగుతున్న మొక్కులు...!!





**మేడారానికి ఇంకబసుల సేవలు,,,!!**

మహాజాతర ముగిసినంక కూడా మేడారానికి భక్తులు వస్తుండటం వారిని చేర్చేందుకు బసులను ఆర్టీసి అధికారులు ప్రతీరోజు ఉదయం నుంచి రాత్రివరకు బసులను నడుపుతున్నారు బసులసౌకర్యం ఉండటంమూలంగా భక్తులు హర్షంవ్యక్తం చేస్తున్నారు మహజాతరలో భక్తులరద్దీబాగా ఉన్నందున ఇప్పుడు వస్తున్నారు,,గతంలో కంటె ఆర్టీసి అధికారులు హన్మకొండడిపొ నుంచిరవాణా కల్పిస్తుండటం విశేషంగా ఉందంటున్నారు,

**జంపన్నవాగులొపుణ్యస్నానాలకు నీళ్లులేవు,,!!**

**జంపన్నవాగులొ నీళ్లులేవు భక్తులు పుణ్యస్నానాలు చేసెందుకు ఇబ్బందులు పడుతున్నారు అధికారులకు ఈవిషయం తెలసినప్పటికి కనీసం జంపన్నవాగును సందర్సించిన దాఖలాలు లేవంటున్నారు జాతర అనంతరం భక్తులకోసం వాగులొమొటర్ల ద్వారనల్లాలను ఏర్పాటుచేయలని మంత్రిసీతక్క ఆదేశించిన విషయం తెల్సిందె అయినప్పటికి అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైన జంపన్నవాగులొకి నీటిని అందించాలని భక్తులుకోరుతున్నారు,,ఇదిలా ఉండగా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు కూడా నిర్లక్షంతొ తాగునీటిని అందించడం లేదు,**



- **భక్తులను చేరవెస్తున్నబసు సర్వీసులు,,,**
- **జంపన్నవాగులొ స్నానాలకు నీల్లేవి,,?**
- **తాగునీరులేక దాహంతొ భక్తులు అలమటించె,,,**
- **జాతర అనంతరం జాడలేని అధికారులు,,**
- **కోట్లనువెచ్చించిన పనులను లక్షనంగా వదిలేసెను,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 10**

ప్రసిద్దపుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న మేడారం నిత్యంమొక్కులు సాగుతున్నాయి మహజాతరకె కోట్లలొ ఊహించని విధంగా భక్తులు తరలివచ్చారు, మహజాతర ముగిసి 3 నెలలుకావస్తుంది గతంలొ జాతర అనంతరం భక్తుల రాకమేడారం వెలవెల పోయెది అటువంటిది ఈసారి జనవరిలొనె జాతర వచ్చింది, ఇప్పడికి కూడ భక్తులుర ద్దీతగ్గలేదు, ఆది,,బుధ,,గురు,వారాలలొ మాత్రమె వచ్చేది కాని ఇప్పుడి ప్రతీరోజుదూరప్రాంతాల నుంచి వస్తున్నారు,,గద్దెలు, జంపన్నవాగు,,చిలకలగుట్ట,,ఆర్టీసిబస్టాండు చెట్లకింద వడిదిచేస్తున్నారు భక్తులమొరను అధికారులు ఆలకించిన దాఖలాలు లేవంటున్నారు,,,ఇక ఆదివారమైతె పెద్దజాతరకు వచ్చినట్లు ఉంటారు,

## రెసొనెన్స్,శ్రీవిద్య పాఠశాలలకు అనుమతులు లేవు

- **సిబిఎస్ఈ సిలబస్ పేరుతో ఫీజులు దండుకుంటున్న యాజమాన్యాలు**
- **అనుమతులు లేని పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చవద్దు**
- **తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యను వ్యాపారంగా చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు**
- **కఠిన చర్యలు తప్పవని ఎంఈవో శంకర్ రాథోడ్ హెచ్చరిక**

**రాజేంద్రనగర్ మార్చి10 డిడి 9వార్త**



రాజేంద్రనగర్ మండలంలో అనుమతులు లేని పాఠశాలల తప్పుడు ప్రచారం చేస్తూ విద్యను వ్యాపారంగా మలచుకుని తల్లిదండ్రులకు కుచ్చుటోపీ పెడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ఉబిలో పడి మోసపోవద్దని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే విద్యాసంస్థలను నిర్వహిస్తూ తప్పుడు ప్రచారాలతో తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్నట్లు గుర్తించినట్టు ఆయన తెలిపారు. పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టేలా జరుగుతున్న ఈ చర్యలపై విద్యాశాఖ ఆందోళన వ్యక్తం చేసింది.ముఖ్యంగా రెసొనెన్స్,శ్రీవిద్య, షైన్ ఇస్లామిక్, ఇన్‌సైట్ ఇంటర్నేషనల్ పాఠశాలలు సరైన అనుమతులు లేకుండానే ప్రవేశాలు చేపడుతున్నట్లు అధికారులకు సమాచారం అందిందని,ఈ పాఠశాలలు తమ వద్ద కేంద్ర విద్యా మండలి విధానం అమలులో ఉందని లేదా ఆ మండలికి అనుబంధం ఉందని ప్రచారం చేస్తూ తల్లి దండ్రులను మోసం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. అయితే రాజేంద్రనగర్ మండలంలో ప్రస్తుతం కేవలం 12 పాఠశాలలకు మాత్రమే కేంద్ర విద్యా మండలి అనుమతి ఉందని విద్యాశాఖ స్పష్టం చేశారు.మిగతా పాఠశాలలు రాష్ట్ర విద్యా విధానం ప్రకారం మాత్రమే నడుస్తున్నప్పటికీ, కేంద్ర విధానం పేరుతో ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు .ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలలకు ఉన్న అనుమతులు గుర్తింపులను నిర్ధారించుకుని మాత్రమే పిల్లలను చేర్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన పాఠశాలల్లోనే ప్రవేశాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అనుమతులు లేకుండా లేదా తప్పుడు ప్రచారాలతో పాఠశాలలు నడిపే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి పాఠశాలలపై సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజేంద్రనగర్ మండలంలో అధికారికంగా కేంద్ర విద్యా మండలి అనుమతి పొందిన పాఠశాలల జాబితాను ఈ ప్రకటనకు అనుబంధంగా విడుదల చేసినట్లు మండల విద్యాశాఖాధికారి తెలిపారు.

# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయిపూలే 129వ వర్ధంతి వేడుకలు.

- **సమ్మక్క- సారక్క,చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి.**
- **మహిళలు వంటింటికే పరిమితం కాదు.**
- **ఇంటికి పట్టిన బూజును ఎట్లా దులుపుతారో,దేశానికి పట్టిన మతోన్మాదాన్ని అట్ల దులపాలి.**
- **ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**



**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కపల్లి సురేష్ అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్య దర్శి రేణుకుంట్ల ప్రీతం, సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి లు ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి,ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని ,నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరిని తరిమి కొట్టిందని ,ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి ని అని ఆయన అన్నారు.సమ్మక్క సారక్క,చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని, మహిళలు వంటింటికే పరిమితం కాదని,ఇంటికి పట్టిన బూజును ఎట్లా దులుపుతారో,దేశానికి పట్టిన మతోన్మాదాన్ని అట్లా దులపాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనుప్ సాయి ,జశ్వంత్,అభిషేక్, చైత్ర, సాయి శరణ్య , అమీనా ,ప్రహర్షిని తదితరులు పాల్గొన్నారు.

# కాంబోజచెరువు కథ మొద టికకొచ్చె...?

- **కాంబోజచెరువును గాలికొదిల**
- **మరమ్మత్తులపై అధికారుల పట్టింపేది,,,?**
- **గత ఎడాదిలొతూములీకేజి కాగా ఇసుకబస్తాలేసె,,,**
- **తూముద్వారా నీరంతాబయ టకు పోయె,,,,**
- **పంటలసాగుకు నీరులేక రైతు లు ఆందోళన చెందె,,**
- **నీళ్లులేక పంటలు ఎండుతు న్నాయని రైతుల ఆరోపన,,**



**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త మార్చి10**

కాంబోజచెరువు కథమొ దటికేనా? అనేవిధంగా అయిందని రైతులు అంటు న్నారు, ఏజెన్సీలో కాకతీయ రాజులు నిర్మించిన కాంబోజచెరువు పైపట్టింపేది? అని ప్రశ్నిస్తున్నారు,, తాడ్వాయి మండలకేంద్రానికి కూత వేటు లొ ఉన్ననర్సింగాపురం సమీ పంలొ గుట్టలమద్య లొ ఉంది, ఈచెరువును 12 శతాబ్దంలొ కాకతీయులు రెండుగుట్టలను కలుపుతు కట్టవేసెను పెద్ద రువైన దీనిని అధికారులు ఏనాడుపూర్తి అభివెద్ధికి పూనుకోలేదు,,తూములు లీకేజితొ నీరంతా వృథాగా బయటకు పోతుంది సాగు నీరులేక పంటల సాగుకష్టంగా మారింది వచ్చిపోయె వర్షాల కు మాత్రమె కొద్దొ,,గొప్పొ పంటలు పండేది మిగ తాభూ ములు బీల్లుగా మారాయి అధికారుల నిర్లక్షానికి గురైం దని ఆయకట్టు రైతాంగం ఆరో పి స్తున్నారు,,

**గత ఏడాది ఇసుకబస్తాలతొ లీకేజీ నివారించె,,,!**

తూములు మరమ్మత్తులు ఉండటంతొ నీరంతా లీకైపోగా రైతులు తెలపడంతొ రాత్రిసమయంలొ తహశీల్దార్ ,సురేష్ కుమార్ ,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చెరువు వద్దకు చేరుకుని రైతులసాయంతొ తుములొ ఇసుకబస్తాలను వేయించెను ఓకవైపున వర్షంకురుస్తుండగా సాహసించిసేవలను అంద్చెను ఈవిషయం తెలవడంతొ మరుసటిరోజు ఐ బి అధికారులు వర్కు ఇన్స్ పెక్టర్ వచ్చి పరశీలించెను, ఎండిగడ్డికట్టలను తూములొ వేయించి నీటివృథాను అదుపుచేయించెను అప్పటిన్చి మళ్లీ చెరువువైపున ఐ బి అధికారులు కన్నెత్తి చూడలేదు అపియటితొ సమస్యకొంచె సమసిపోయింది,,

**తూములీకేజితొ నీరంత పోయింది,,!!**

తుములీకేజితొ నీరంతా బయ టకు పోయిందని రైతులుఆరోపిస్తు న్నారు, చెరువులొ ఏమాత్రం చుక్కా నీరులేదని ఇప్పుడు పంటల పరిస్తితి ఏమిటి? అని అంటు న్నారు చెరువుకింద రెండు కాలువలు నీటిసాగుకు అప్పట్లొ ఏర్పాటుచేశారు, రెండుమాత్రమె వాటిలోను పిచ్చిమొక్కలు మొలిచా యి,అధికారులు చెరువైపున చూసినదాఖలాలు లేవంటు న్నారు,, ప్రదానంగా ఉన్నటు వంటి రెండు కాలువల్లొ పిచ్చి మొక్కలు మొలిచాయి నీళ్లుపోకుండా అయ్యాయి నీళ్లు ఉంటె సుమారుగా 485 ఎకరాలు సాగయెది, కానితూ ములీకేజితొ నీళ్లుబయటకు పోతున్నాయి నీరంతా అడుగంటి పొయింది తూముకు దూరంగా ఉంది పంటలకు నీరులేక ఆకాశవాయిపై ఆదారపడవలసి వస్తుందని, ఆయ క ట్టురైతాంగం ఆవేదన వ్యక్తంచేస్తున్నారు

**వచ్చేదివర్షా కాలం,,కష్టకాలం,,,!!**

వచ్చెదివర్షాకాలం చెరువుపనులు చేయకపోతె కష్టకాలంగా మారుతుందని రైతులు వాపోతున్నారు వ్యవసాయంపై ఆధారపడి జీవీస్తున్నారు ఇక్కడ ఎలాంటి ఉపాదిపనులు దొరకవు అధికారులు ఈసారైన పట్ట్చుకుని కాంబోజచెరువు తూములులీకేజి,,కాలువలమరమ్మత్తులు చేయించాలని రైతులుకోరుతున్నారు,,







# పదవ తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు..

- **విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలి..**
- **కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్.**

**మార్చి 10 డిడి9 వార్త వెంకటాపురం.**

జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏ ఏ సి సి చైర్మన్ స్వరూపారాణి, వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి, ఉప సర్పంచ్ సన్నీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం పదవ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థిని గుడిమెట్ల లిఖితకు రూ.5000 నగదును ఆమె తండ్రి రమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తదనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలతో కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్లలో పశువులకు ఉచితంగా గాలి టీకాలు.

- **పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.**
- **గ్రామ సర్పంచ్ మస్కుల నరేందర్ రెడ్డి.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 11:**

రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డిచే ప్రారంభించడం జరిగింది.మంగళవారం గ్రామంలో 198 పశువులకు టీకాలు వేయుటం జరిగింది. ప్రతి సంవత్సరం సంవత్సరానికి రెండు సార్లు ఈ టీకాలు ఉచితముగా పశువులన్నింటికీ వేయడం జరుగుంతందని, ఈ సంవత్సరం రెండవసారిగా 10 మార్చ్ 2026 నుండి 9 ఏప్రిల్ 2026 వరకు మండలంలోని అన్ని పాడి పశువులకు ఉచితంగా వేయడం జరుగుతుందని, పశు పోషకులు అందరూ ఈ టీకాలు వేసుకొని పశువులు వ్యాధి బారిన పడకుండా అనారోగ్యానికి గురి కాకుండా ఆర్థిక నష్టాన్ని పొందకుండా టీకాలు వేయించుకోగలరని మండల పశువైద్యాధికారి డాక్టర్ కళ్యాణి రైతు సోదరులను తెలుపడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్, ఎస్. నారాయణ విఎల్ఓ, సిబ్బంది మల్లికార్జున్, గోపాలమిత్ర సంఘం మార్క శ్రీనివాస్, కుంట కుమార్ కత్తెరల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల కోసం కొత్త భవనం
# కొండాపూర్‌లో పనులకు శ్రీకారం

**జనగామ మార్చి 10 (డిడి 9వార్త )**

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మహిళా సంఘ భవనానికి మంగళవారం సర్పంచ్ గుగులోతు దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ లింగనబోయిన నరేష్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లోడెం రజిత, రవీందర్, ఎల్లయ్య, కనుకయ్యతో పాటు వార్డు సభ్యులు మహేష్, గణేష్, రత్న, ఉమా, ప్రియాంక, సంపత్, లక్ష్మి, అరుణ, భాగ్యలక్ష్మి, రమ, వెంకన్న, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు.



# ఘనంగా సావిత్రీభాయి పూలే ఘనంగా వర్ధంతి వేడుకలు

**బోనకల్,మార్చి10, (డీడీ 9వార్త):**

స్థానిక బోనకల్ మండల పరిధిలో స్వేరో కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీభాయి పూలే వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనకల్ మండల స్వేరో కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర నియోజకవర్గం స్వేరో అధ్యక్షులు శాంపొంగు శ్యాం కుమార్ స్వేరో హాజరయ్యి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గం అధ్యక్షులు మాట్లాడుతూ మహిళల పట్ల సమాజంలో ఎలాంటి చిన్నచూపు ఉందో ప్రముఖులుగా చెలామణి అవుతున్న వారి మాటలు వింటే అర్థమవుతుంది. స్త్రీల వస్త్ర ధారణ మీద, మసులుకునే పద్ధతి మీద, అసహనంతో కూడిన వ్యాఖ్యలు ఇటీవల ఎక్కువైనాయి. దానికి కారణం మహిళలు వంటింట్లోనే మగ్గిపోకుండా చదువుకుం టున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. తమ అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటిస్తున్నారు. నచ్చినట్లు బతకగల్గుతున్నారు. దీన్ని భరించని వాళ్లు కూడా ఉంటారు. వాళ్ల మెదళ్ల నిండా పురుషాధిక్య భావజాలం నిండి ఉంటుంది. అది స్త్రీలకు స్వేచ్ఛనివ్వదు. రాజ్యాంగం చట్టబద్ధంగా ఇచ్చిన స్వేచ్ఛను కూడా ఒప్పుకోదు. ఇంత ఆధునిక కాలంలోనే ఇలా ఉంటే సావిత్రీభాయి పూలే కాలంలో స్త్రీల పరిస్థితి ఎలా ఉండేదో ఊహిస్తేనే ఆందోళనగా ఉందని ఆయన అన్నారు. మరియు 1831, జనవరి 03న జన్మించిన సావిత్రీభాయికి జ్యోతిరావు పూలేతో తన తొమ్మిదవ యేటా అంటే వివాహం జరిగింది. ఆ కాలంలో ఇలా బాల్యవివాహాలు సర్వసాధారణం. జ్ఞానం పట్ల తపన కలిగిన సావిత్రికి అప్పటికే చైతన్యవంతుడైన పూలే స్వయంగా చదువు చెప్పాడు. ఆ కాలంలో బాలికలకు చదువు చెప్పే మహిళా ఉపాధ్యాయులెవరూ లేరు. ఆ లోటును తీర్చడానికి సావిత్రీ అహ్మద్‌నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్నది. భర్త సహకారంతో 1848లో బహుజన బాలికల కోసం మొదటి పాఠశాలను ఏర్పాటు చేసింది. భారత దేశంలో బాలికల విద్య కోసం ఏర్పాటయిన మొట్టమొదటి పాఠశాల ఇదే. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ భాయి. నిజానికి ఈ దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రిభాయి పూలే పేరు మీద జరగాలి. అలా జరపకపోవడం విచారకరం. అయితే ఆరోజుల్లో బహుజనుల నుంచి మగపిల్లలే చదివే అవకాశం లేదు. అలాంటిది కింది కులాల నుంచి వచ్చిన ఆడపిల్లల కోసం పాఠశాల ఏర్పాటు చేయటమన్నది పెద్ద విప్లవం. అలా శూద్ర, అతిశూద్రుల కోసం ఒకటి కాదు రెండు కాదు దాదాపు 52 పాఠశాలలు ఏర్పాటు చేసి నిర్విఘ్నంగా చదువు చెప్పటమన్నది మామూలు విషయం కాదు. ఒక రకంగా ఒక ప్రభుత్వం చేయగలిగినంత పని పూలే దంపతులు చేశారు. ఇప్పుడు దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నడిచే మధ్యాహ్న భోజన పథకం సృష్టికర్తలు పూలే దంపతులే. ఆ కాలంలోనే వారు నడుపుతున్న పాఠశాలల్లో పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనవసతి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల స్వేరో కమిటీ మాగి ముఖేష్ స్వేరో, బోనకల్ 9వ వార్డు శివకృష్ణ స్వేరో, తాటికొండ వెంకటరత్నం స్వేరో, కొమ్ము రవి, స్వేరో, తెల్లబోయిన సుమన్ స్వేరో, రంజిత్ స్వేరో, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభ రద్దు చేసి తిరిగి నిర్వహించాలని వాగోడ్డుగూడెం గ్రామ ప్రజల డిమాండ్

**మంగపేట మార్చి 10డీడీ9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం వాగోడ్డుగూడెం గ్రామపంచాయతీలో 03032026 తేదీన నిర్వహించిన గ్రామసభను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, హోలీ పండుగ రోజు ప్రభుత్వ సెలవు ఉన్నప్పటికీ గ్రామసభ నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు సరైన సమాచారం ఇవ్వకుండానే గ్రామసభ నిర్వహించారని ఆరోపించారు. వీడిసి సభ్యులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంతో గ్రామసభకు కనీస సంఖ్యలో కూడా ప్రజలు హాజరు కాలేదని పేర్కొన్నారు. గ్రామసభలు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా నిర్వహించాల్సి ఉంటుందని, కానీ కొంతమంది మాత్రమే పాల్గొనే విధంగా గ్రామసభ నిర్వహించడం సరైన విధానం కాదని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. కావున 03032026 తేదీన నిర్వహించిన గ్రామసభను రద్దు చేసి, గ్రామ ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి అందరూ పాల్గొనే విధంగా తిరిగి గ్రామసభ నిర్వహించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా వాగోడ్డుగూడెం గ్రామానికి చెందిన సున్నం వంశీ, సున్నం సాంబశివరావు, సున్నం ప్రవీణ్, బొగ్గుల అఖిల్, చౌలం నవీన్, చింతల బాలరాజు, దబ్బగట్ల బాబు, కొట్టెం రాము, సోడి శరత్, దెబ్బకట్ల లక్ష్మణరావు, డబ్బకట్ల అరుణ్, కొమరం శివాజీ, దబకట్ల లక్ష్మణరావు, సోయం ఉదయ్, గట్టుపల్లి అర్జున్, శోలం బాబు, సోయం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ను త్వరగా పూర్తి చేయాలి

- **జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ**

**బోనకల్,మార్చి10,(డీడీ9 వార్త):**

ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెంచాలని అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ ను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ తెలిపారు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ నందు ఆశ డే కార్యక్రమం నిర్వహించారు, ఈ సంధర్భంగా డాక్టర్ అరుణ,ఎన్‌ఎచ్‌ఎం డీపీఓ దుర్గా, ఎచ్‌ఈఓ సత్యనారాయణలు మాట్లాడుతు డ్రగ్ స్టాక్ పొసిషన్ ఎప్పటికపుడు చూసుకుంటూ , అవసరమైనపుడు ఇండెంట్ పెట్టుకొని అందరికీ సకాలంలో మందులు అందేలా చూసుకోవాలని తెలిపారు.ఆన్లైన్ చేయుటలో సిబ్బందికి ఉన్న సందేహాలపై అవగాహన కల్పించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోనకల్ నందు మార్చి 13న స్పెషల్ క్యాంప్ ను నిర్వహించనున్నామని కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా బోనకల్ గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతిని ఆహ్వానించి సన్మానం చేయటం జరిగింది.వివిధ కేడర్ లలో పని చేస్తున్న పీఎచ్సి సిబ్బంది నుండి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని గుర్తించి వారిని కూడా సన్మానించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి,మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత,శోభ,ఉదయ శ్రీ,అనుష, రమాదేవి,నర్సింగ్ ఆఫీసర్ లు రాధ లత, ఫార్మసీస్ట్,నరేంద్ర చారి ఏఎన్ఎంలు,ఎంఎల్ఎచ్పి,ఆశలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామ సభకు తగ్గిన ప్రజా స్పందన

**చర్ల, మార్చి 10 (డిడి 9వార్త )**




చర్ల మేజర్ గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం ఎన్నికైన తర్వాత మొదటిసారి మంగళవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభను ఎంపీడీవో కనపర్తి ఈదయ్య, సీడీపీవో పాకాల చైతన్య,చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, పంచాయతీ సెక్రటరీ తోకల సురేష్ లు ఈ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను, లోటుపాటులను గురించి చర్చించారు. ఈ గ్రామ సభకు నీటిపారుదల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శాఖల అధికారులు మాత్రమే పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రోడ్లు మరియు భవనాల శాఖ, విద్యాశాఖ, అటవీశాఖ, తదితర శాఖల నుండి అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. వివిధ శాఖల అధికారులు గ్రామ సభకు హాజరు కాకపోవడంతో దరఖాస్తుదారులు నిరాశతో వెనుదిరిగారు. ఈ మేరకు గ్రామసభలో గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సీడీపీవో చైతన్య అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో లోపాలను నూతన భవన నిర్మాణం,ప్రహరీ గోడల నిర్మాణానికి సంబంధించిన విషయాలపై గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వ స్థలం కేటాయింపునకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం ఐకెపి అధికారులు గ్రామస్తులు అడిగిన సమస్యలను తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. వార్డు సభ్యులు డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణాలు, వైకుంఠధామానికి కేటాయించిన స్థలంలో సమాధులు నిర్మిస్తూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారులపై డ్రైనేజీలు దాటి నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు, అక్రమంగా నిర్వహిస్తున్న వ్యాపారాలను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరుతూ దరఖాస్తులు అందజేశారు. గ్రామస్తులు కోతుల, పందుల బెడద, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. చర్ల పంచాయతీకి ఓకే చెత్త బండి ఉండడం వలన చెత్త నిర్వహణ కష్టతరమవుతున్న నేపథ్యంలో మరొక కొత్త వాహనాన్ని కొనుగోలు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు తెలిపారు. ఈ గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో సమస్యలు అలాగే ఉంటాయని వాటిని పరిష్కరించాలంటే అన్ని శాఖల నుండి అధికారులు గ్రామ సభలకు హాజరుకావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సభలో అతి తక్కువ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభిన ఎంపీడీఓ

**బోనకల్,మార్చి10,(డీడీ9 వార్త):**

జానకిపురం గ్రామంలోని సర్పంచ్ కర్లకుంట సులోచన దావీదు సహకారముతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులు ఎంపీడీవో ఆర్ రమాదేవి సర్పంచి తో కలిసి ప్రారంభించారు,సాయిరాం సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ విజేష్ , శ్రావణి , రేణుక, భరత్ వైద్యులతో ఉదయం 10 నుండి ఒకటి 30 నిమిషాలు వరకు మొత్తం ఓ పి 170 వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయుట జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రిటైర్డ్ ఏ ఎస్సై కర్లకుంట దావీదు,ఉప సర్పంచ్ గంగాధరి భూపతిరావు మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు వార్డ్ సభ్యులు పంజి దేవమణి కర్లకుంట సాయమ్మ చిలక శివ కర్లకుంట నాగమణి పంజి రమ్య గ్రామ పెద్దలు పర్సనబోయిన వీరస్వామి కోట హనుమంతరావు పంజి రమేష్ షేక్ సైదులు చిలక నాగరాజ్ షేక్ సైదా సయ్యద్ బాజీ వెన్నబోయిన దుర్గమ్మ దారిల్లి వెంకటేశ్వర్లు బుల్లెపోగు బోసి చిలక రవికుమార్ మరియు వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తొలి మహిళా ఉపాధ్యాయురాలికి నివాళులర్పించిన మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు

**జనగామ మార్చి 10( డిడి 9 వార్త )**



హైదరాబాద్ లక్డీకపూల్ మీడియా పాయింట్ మంగళవారం *బీసీ టైమ్స్ అధినేత సంగెం సూర్యారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ హాజరై చదువుల తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

మాజీ డీజీపీ పూర్ణ చంద్రరావు సర్ మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన తీరు విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన మొదటి పంతులమ్మగా పేరు సంపాదించుకున్న తీరు నేటి యువతీయువకులు సావిత్రి బాయి బాటలో నడిచి సమసమాజ స్థాపనకై ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.

కార్యక్రమంలో ఆల్ ఇండియా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి *లక్ష్మి నారాయణ ,రిటైర్డ్ ఏసీపి *తుమ్మలపల్లి నారాయణ, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ సోమ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, బీఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంకటి లక్ష్మణ్ కొంకటి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయ్ ఫూలే స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:మార్చి10(డిడి 9వార్త)**



గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయం నందు భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయ్ పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే భారతదేశంలో మహిళల విద్యకు పునాది వేసిన మహనీయురాలని కొనియాడారు తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల విద్య కోసం తొలి పాఠశాలను స్థాపించి సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా వెలుగులు పంచారని తెలిపారు మహిళలు చదువుకుని సమాజంలో గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో ఆమె జీవితాంతం కృషి చేశారని అన్నారు సమాజంలో సమానత్వం విద్యా హక్కుల కోసం ఆమె చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు మహిళల సాధికారత విద్యాభివృద్ధి కోసం ఆమె చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు

# కొడిశల విద్యార్థులు అన్నివిదాలుగా ఎదగాలె,,,!!

- **క్రీడలు,,చదువుతో సామాజికంగా ఎదగాలి,,**
- **బాగా చదువుకుని ఉన్నతశిఖరాలకు ఎదగాలె,,**

**ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి 10**




కొడిశవిద్యార్థులు అన్నివిధాలుగా ఎదగాలని అందరు కోరుకుంటున్నారు పదివేల తరగతి విద్యార్థులకు కొద్దిరోజుల,జులలో "పది" పరీక్షలు జరుగబోతున్నాయి చక్కగా కష్టపడిచదువుకుని పదిలో ఉన్నతమైన మార్కులు సాదించాలని కోరుతున్నారు హెడ్మాస్టర్ ,,వార్డెన్ పి డి లుమాట్లాడుతు విద్యార్థులు చదువులో బాగారాణించాలని కోరారు చదువుకున్న కొడిశల ఆశ్రమ స్కూల్ కు కనిపెంచిన తల్లితండ్రులకు మంచి పేరుతేవాలని కోరారు హెడ్మాస్టర్ ,,వార్డెన్ ప్రోత్సహం, ఉపాధ్యాయులు పి డి కృషి ఎనలేనిదని అన్నారు ఈరోజు నుంచి పరీక్షలు ముగిసెదాక బాగా పట్టుదలతొ చదవాలని మండల టాఫర్లుగా రావాలని ఆకాంక్షించారు,,

## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన డి ఎమ్ & హెచ్ ఓ(DM&HO)..

**మణుగూరు. మార్చి 10(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (DM&HO) మంగళవారం నాడు సందర్శించి మణుగూరు మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వారిలో 16 మంది విద్యార్థులను మణుగూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఒక విద్యార్థికి ప్రాథమిక చికిత్స అందించి తిరిగి హాస్టల్ కు పంపించారు. మిగతా విద్యార్థులు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్థిరంగా ఉన్నారని తెలిపారు. వారిని ఏరియా ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణుడి పర్యవేక్షణలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. జిల్లా వైద్య శాఖాధికారి హాస్టల్ సందర్శన సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారు తీసుకున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వారికి ఎదురైన లక్షణాల గురించి ఆరా తీశారు.ఎక్కువగా విద్యార్థులు వాంతులు, మరియు కడుపునొప్పి సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. అనంతరం DM&HO మణుగూరు లోని బిసి హాస్టల్ ను సందర్శించి అక్కడ RBSK బృందాలు మరియు PHC మణుగూరు వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా హాస్టల్ స్టాఫ్ నర్స్ కు విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే సమీపంలోని వైద్య అధికారులకు సమాచారం అందించాలని,అవసరమైనపుడు తక్షణ ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి స్థిరంగా ఉందని వైద్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో ఉంచి



అవసరమైన చికిత్స అందిస్తున్నారు.

## అమ్మ ఫౌండేషన్ సేవలు అమోఘం: పద్మశ్రీ చింతకింది మల్లేషం

**జనగామ, మార్చి 10:(డిడి9) వార్త**

ఉద్యమాల గడ్డ జనగామలో సమాజహితం కోసం అమ్మ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేషం కొనియాడారు. మంగళవారం ఆయన సంజయ్ నగర్‌లోని అమ్మ పౌండేషన్, జనగామ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ.. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ కోయాడ రవి నేతృత్వంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. పేదలకు అన్నదానం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పెంపకం, అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం వంటి పనులు వారి మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అమ్మఫౌండేషన్ చేస్తున్న పోరాటాలు స్ఫూర్తిదాయకమని, నేటి యువత సోషల్ మీడియాకు పరిమితం కాకుండా అమ్మ ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ కోయాడ రవి ఆధ్వర్యంలో చింతకింది మల్లేషంను ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మ పౌండేషన్ సభ్యులను చింతకింది మల్లేషం సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన నాయకులు గుర్రం నాగరాజు గారు అమ్మఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కోయ్యడ రవి, బింగి నర్సింహులు, గట్టుపల్లి బాలస్వామి, ప్రభాకర్, బోట్ల రమేష్, వడ్డేపల్లి సాయి అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు పాల్గొన్నారు.






# ఆశన్న రాక కోసం

- **అభిమానుల ఎదురుచూపు**
- **స్వగ్రామానికి రానీ పెద్దన్న**
- **లక్ష్మీదేవి పేటకు రావాలంటున్న గ్రామస్తులు**

**డీ డీ 9 వార్త, ములుగు :**



మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అలియాస్ తక్కల్లపల్లి వాసుదేవరావు ఇంతవరకు తన స్వగ్రామానికి రాకపోవడంతో గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడో చిన్నతనంలో పీపుల్స్ వార్ పార్టీ లో అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన అప్పటినుండి ఇప్పటివరకు గ్రామానికి వచ్చిన సందర్భాలు లేవు. సుమారు 35 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన తక్కలపల్లి వాసుదేవరావు మావోయిస్టు పార్టీలో జరిగిన పరిణామాల కారణంగా కేంద్ర కమిటీ సభ్యుని స్థాయిలో ఉన్నప్పటికీ అతడు సుమారు 150 మంది తన అనుచరులతో కలిసి ప్రభుత్వము ముందు లొంగిపోవడం జరిగింది. ఇక అప్పటినుండి ఆశన్న తన స్వగ్రామమైన లక్ష్మీదేవి పేటకు ఎప్పుడు వస్తారని గ్రామ ప్రజలు ఆయన అభిమానులు, బంధుమిత్రులు ఎదురుచూస్తున్నారు. ఆశన్న గురించి పత్రికల్లో ఏ చిన్న వార్త వచ్చిన ఆ వార్తలను ఎంతో ఆసక్తిగా చదివే ప్రజలు అన్న ఎప్పుడు వస్తాడని పాత్రికేయులను అడిగి తెలుసుకుంటున్నారు. ఆశన్న గ్రామానికి వస్తే అతన్ని తనివి తీరా చూసి తరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆయనతో పాటు వారి తల్లిదండ్రుల జ్ఞాపకాలను గ్రామస్తులు నెమరువేసుకుంటున్నారు. ఇటీవల ఓ దినపత్రికలో ఆశన్న ప్రకటన రావడంతో ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. అన్న మా గ్రామానికి ఎప్పుడొస్తాడని ప్రతి ఒక్కరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా వాసుదేవరావు స్వగ్రామానికి వచ్చి ప్రతి ఒక్కరిని పలకరించి ఆత్మీయ తను చాటుకోవాలని డిడి 9 వార్త ద్వారా ప్రజలు కోరుతున్నారు.